# వార్డుల్లో కమిషనర్ పర్యటన

రాజాం రూరల్, జూన్ 1: నగరపంచాయతీ కమిషనర్ జేగి సత్యనారాయణ శనివారం పొనుగుటివలస గ్రామంలో వార్డుల పర్యటన చేశారు. రోడ్లు, కాలువల నిర్మాణాలు వంటి వాటిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి సరఫరా విషయంలో ప్రజలు ఏ విధంగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. క్లోరినేషన్ సక్రమంగా చేయాలని కమిషనర్‌ను ప్రజలు కోరారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిర్మించుకోవాలని, పూర్తయినవాటికి సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోపోతే అత్యవసర సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు. వచ్చే వార్డు పర్యటనకు వచ్చేసరికి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలన్నారు. ఏఈ సతీష్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేహాన్ ముజీబ్, టీపీఎస్ కామేశ్వరరావు ఉన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ సత్యనారాయణ

# పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టిసారించండి



3వ వార్డులో ఆరాతీస్తున్న కమిషనర్ సత్యనారాయణ

రాజాం: పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రతిఒక్కరూ దృష్టిసారించాలని నగరపంచాయతీ కమిషనర్ వీ సత్యనారాయణ సూచించారు. వార్డు విజిట్‌లో భాగంగా పట్టణంలోని 3, 4వ వార్డుల్లో శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయొద్దని, పారిశుద్ధ్య కార్మికులు సకాలంలో వీటిని తొలగించాలని పేర్కొన్నారు. పొనుగుటివలసలో మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఆయన వెంట ఏఈ సురేష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.